# మూగ కోరికలు

సిహెచ్. దుర్గాప్రసాద్

ప్రకాష్ బైటకొచ్చి సిగరెట్ కాలుస్తూ నిలబడ్డాడు.

చల్లనిగాలి వీస్తోంది. యింకా లైట్లు వెలగలేదు.

"ఏమండీ!"

తలెత్తి చూశాడు. ఓ యువతి నిలబడి వుంది. సమాధానం చెప్పక అలాగే చూస్తూ నిలబడ్డాడు.

"మిమ్మల్నేనండీ!" మళ్ళా పిల్చింది.

పసిమి చాయన ఛాయ, పొడుగ్గా ఉంది. సన్నగా వున్న ఆమె తెల్లని చీరలో చాలా నాజూగ్గా ఉంది. అలాగే చూస్తూ నిలబడ్డాడు.

"మార్కెట్ కెటు వెళ్ళాలి?"

ఈ సారి మాత్రం ప్రకాష్ కంగారు పడ్డాడు. అన్నిసార్లు పిల్చినా పలకనందుకు సిగ్గుపడ్డాడు.

"సారీ! యేమనుకోకండి!" తొట్రుపడుతూ అన్నాడు.

"నే అడిగిందది కాదు! కాశీశ్వరావు మార్కెట్ కు దారండీ!" చిరునవ్వు నవ్వుతూ అంది.

"ఈ బజారునే వెళ్ళి అటు పడి ప్రక్కకు తిరగండి. ఆ బజారునే తిన్నగా ఎటూ తిరక్కుండా వెళ్ళండి. ఎదురుగా కన్పిస్తుంది!"

థ్యాంక్స్! నాకీ లొకాలిటి క్రొత్తండీ!" ప్రకాష్ చూపించిన వేపు చూస్తూ అంది.

"అలాగా! మీదీ వూరు కాదన్నమాట!"

"అహా! ఈ వూరే!"

"ఆశ్చర్యంగా వుందే!"

"దీంట్లో ఆశ్చర్య పడాల్సిందేముంది! ఆడాళ్ళు అన్ని బజార్లు తెల్సుకోవాలని లేదుగా!" అతనికి నొప్పి తగలకుండా సమాధానం చెప్పింది.

"సారీ! మీరు మరోలా అనుకుంటున్నారులా వుంది!" కొంచెం తడబడ్డాడు.

"మీరు భలేవారు! దేని కలా కంగారు పడ్తారు? నే నుండేది మొగల్రాజపురం. ఆఫీసు సూర్యారావుపేట! ఎప్పుడూ యిటు రాలేదు!"

"అలా చెప్పండి మరి!" నవ్వాడు ప్రకాష్.

"మీ పేరు తెల్సుకోవచ్చా!"

"జయ!"

"నా పేరు ప్రకాష్!"

"ముందే జాగ్రత్తపడ్డారు!" చిరునవ్వు నవ్వింది.

అర్థం చేసుకున్న ప్రకాష్ కూడా ఆమెతో పాటు నవ్వాడు.

"ఈరోజిలా వచ్చారు ఎందుకో?"

"లేడీస్ కాలేజిలో నన్ను పోలింగ్ ఆఫీసరుగా వేశారు!"

"ఎక్కడ?"

"మీ బూత్ ప్రక్కనే!"

"నేను చూడలేదేమండీ!"

"నేను మిమ్మల్ని మధ్యాహ్నమే

చూశాను."

"అలాగా! మీరిప్పుడు మార్కెట్ నుంచి సిటీబస్‌మీద వెళ్తారా?" సిగరెట్ పారేస్తూ అన్నాడు.

"అనుకుంటున్నాను!"

"అందాక నేనూ వస్తాను. పదండి!"

"థ్యాంక్స్! నే వెళ్తాను లెండి. మీకు చాలా పను లుండొచ్చు!" నవ్వింది.

"అలాంటి వేమీ లేవు. మీకు దారీ తెలుస్తుంది నాకు కాలక్షేపమూ అవుతుంది. రండి!" ముందుకు నడిచాడు.

"ప్లీజ్ డోంట్ థింక్ అదర్‌వైజ్! మీకా శ్రమ వద్దు" అంటూ నవ్వుతూనే అటు వెళ్ళే రిక్షా ఎక్కి కూర్చుంది జయ.

అది చూచి అతను చాలా ఫీలయ్యాడు. మొహం చిన్నబోయింది. 'ఎంత మెత్తగా ఫూల్‌ని చేసింది. చాలా గడసరి.' వచ్చే కోపాన్ని అణచుకుంటూ తనలో తను అనుకున్నాడు.

"వస్తానండీ!" వెళ్ళిపోయింది జయ.

వెళ్ళిపోతున్న రిక్షాకేసి, జయకేసి చూసి "ఆడది పోయింది. అదే మగాడైతేనా చెంప పగలగొట్టేవాడిని" కసిగా అనుకున్నాడు ప్రకాష్.

* * *

పోలింగ్ ప్రొద్దుటే ఏడు గంటలకు ప్రారంభమైంది.

వచ్చేపోయే వోటర్స్‌తో నానా గందరగోళంగా వుంది.

ఎలాగో సాయంత్రం అయిదు గంటలకు బూత్ మూతబడింది.

ప్రకాష్ తనకు రావలసిన డబ్బులు తీసుకుని రోడ్డుమీద కొచ్చాడు. అప్పటి వరకు విసిగిపోయిన అతను బైట చల్లని గాలికి కొంత ఊరట చెందాడు.

"పనంతా అయిపోయిందా?" బ్యాగ్ వూపుకుంటూ నవ్వుతూ వస్తోంది జయ.

ప్రకాష్‌కు వొళ్ళుమండి పోయింది. సమాధానం చెప్పలేదు.

"ఓ! మీమాటకాదని వెళ్ళిపోయినందుకు కోపమొచ్చింది కదూ!" దగ్గరకొచ్చి చిలిపిగా చూస్తూ అంది.

అగ్నిమీద ఆజ్యం పోసినట్టైంది. అయినా యేమనాలో తెలియక "నో! నో! అదేం లేదు!" చురచుర చూశాడు.

"మీ చూపులే తెలుస్తోన్నాయి లెండి!" కొంటెగా నవ్వింది.

"సుఖంగా చేరుకున్నారా?"

"మీ దయవల్ల!"

"చాలా చమత్కారంగా మాట్లాడతారు!"

"ఆలస్యంగా తెలుసుకున్నారు!"

"మీరు మంచి మాటకారు"

"అక్కడికి మీరు కానట్టు!" క్రీగంట చూసింది.

"ఊఁ! పదండి. వెళ్దాం!"

"ఎక్కడికి?" కళ్ళు పెద్దవిగా చేసుకుని అడిగింది.

"అలా చల్లగాలికి! అభ్యంతరమా?"

"లేదు! కాని త్వరగా యింటి కెళ్ళాలి. మా నాన్నగారు ఎదురు చూస్తుంటారు!"

"ఈ వొక్క రోజేగా!"

"నా మాట నమ్మండి. నాన్నగారు కంగారు పడతారు!"

"అయితే రానంటారా?" ఆమె మొహంలోకి చూస్తూ అన్నాడు.

జయ మాట్లాడలేదు. నేలచూపులు చూస్తూ నిలబడింది.

"ప్లీజ్! యీ వొక్కరోజు నాకోసం...."

"అదే ఆలోచిస్తున్నాను. ఇటు మీ మాట

కాదనలేకుండా వున్నాను. అటు చూస్తే నాన్నగారు...." అతని మొహంలోకి చూసింది.

"బలవంతం చెయ్యటం అంత మంచిది కాదు. మీ యిష్టం!"

"మీకు కోపం వచ్చినట్టుంది!" నవ్వింది జయ.

ప్రకాష్ మాట్లాడలేదు.

"పదండి!"

ప్రకాష్ సంతోషంగా ఆమెను చూశాడు. జయ నవ్వింది. ఇద్దరూ నడుస్తూన్నారు.

"మీ కోపం పోయిందా?"

"లేనంటే బ్రతిమిలాడతావా?" చిలిపిగా అడిగాడు.

"మీరు చాలా కొంటెవాళ్ళు!" నవ్వింది జయ.

"ముందు కాఫీ త్రాగుదాం!"

"కాదంటే మళ్ళా మీకు .... "ఓరగా చూసింది.

"తెలుసుకున్నారు. సంతోషం!"

ఇద్దరూ ఫ్యామిలీ రూమ్‌లోకెళ్ళి వొకరి కెదురుగా వొకరు కూర్చున్నారు. క్రింద ప్రకాష్ కాళ్ళు జయకాళ్ళను తాకుతున్నాయి. ఆమె కూడా అలాగే చేస్తుంది. పైన యిద్దరూ వొకర్నొకరు చూసుకుంటూ ఊహాలోకాల్లో మునిగిపోయారు.

"సార్! చెప్పండి!" సప్లయర్ పిలుపు విని త్రుళ్ళిపడ్డారు.

"సమూసా!" జయ చెప్పింది.

అతను వెళ్ళిపోయాడు.

"అవంటే నా కెంతో యిష్టం. మీకు తెల్సినట్టే ఆర్డరిచ్చారు!" ప్రకాష్ అన్నాడు.

"రక్షించారు. వద్దంటే అవన్నీ నేనే

# వైద్య సలహాలు

ప్ర: భ. హిమాచంద్, గోపాలపురం.

నాకు రాత్రుళ్ళు కండ్లు మండుచున్నవి. కారణం?

జ: కండ్లు మండటానికి దృష్టిలోపముండ వచ్చు. కండ్లకు విశ్రాంతి లేకపోవచ్చును (నిద్దుర మేల్కొనడంవల్ల). రోగానికి కారణంకాని సూక్ష్మజీవులవల్ల కావచ్చు.

రాత్రుళ్ళు నిద్దురపొయ్యేటప్పుడు 'మెర్కురో క్రోమ్' లేక 'ఆర్జిరాల్' చుక్కలు వేసుకోండి. తగ్గుతుంది.

ప్ర: కె. వసుంధర, ఏలూరు.

నా వయసు 16 సం॥, 6 నెలలు. ఇంకా మెచ్యూర్ కాలేదు. 10 వ తరగతి పాసైయ్యాను. నా తోటి వాళ్ళందరికి దాదాపు పెళ్ళయింది. నేను ఇంకా లంగా. జాకెట్లు వేసుకుంటాను. చాల సిగ్గుగా వుంది.

జ: అంత సిగ్గు పడనవసరం లేదు. చలి దేశాల్లో వుండేవారు చాల ఆలస్యంగా పెద్దవారౌతారు. ఉష్ణదేశాల్లోనివారు చిన్నవయస్సులోనే పెద్దవారు కావాలి.

అయితే, మీ విషయంలో, వంశ పారంపర్యంగా ఏమన్న వున్నదేమో చూడండి. మీ తల్లిగాని, వారి సంతతివారు ఆలస్యంగా పెద్దవారయ్యారేమో.

అలాకాకపోతే ఒక లేడీ డాక్టర్ సలహా తీసుకోండి. బహుశా 'హార్మోన్స్' లోపం అయియుండవచ్చును కూడ.

మీరేం అధైర్యపడనవసరం లేదు.

—డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి

తినాల్సి వచ్చేది !"

ప్రకాష్ ఆమె కాలిని గట్టిగా నొక్కాడు.

"అబ్బ !" చిరుకోపంతో చూసింది.

సప్లయర్ రెండు ప్లేట్లు తెచ్చి వాళ్ళిద్దరి ముందు పెట్టి నిలబడ్డాడు.

"టీ !" ప్రకాష్ చెప్పాడు.

తలూపుతూ వెళ్ళిపోయాడతను.

సమూసా కొరుకుతూ అన్నాడు ప్రకాష్.

"త్వరగా కానీయండి, పిక్చర్ కెళ్ళాం ?"

"షికారు పోయి పిక్చర్ లోకొచ్చిందా వ్యవహారం !"

"వెళ్ళకూడదా ?"

"అని కాదు. ఇప్పుడొద్దు !"

"అదేం కుదరదు. వెళ్ళాల్సిందే !"

"మరి నామాట కూడా వినండి !"

"ఈసారికి నా మాట వినండి. తర్వాత మీ మాట !"

"అబ్బబ్బ ! మీతో పెద్ద చిక్కే !"

"తెల్సుకున్నారుగా !"

"[illegible] నేనోసారి [illegible] అనుకున్నాను చెప్పాడు."

"అనుమానం దేనికి ?"

"మరింకా పెళ్ళి చేసుకోలేదేం ?"

"అని మీ కెవరు చెప్పారు ?"

"నేనే అనుకున్నాను !"

"పొరపాటు పడ్డానన్న మాట !"

"అయ్యిందా !" ఆమె మొహంలో రంగులు మారాయి.

"నమ్మకం లేదా !"

"నా దగ్గర అబద్ధం చెప్పకండి !"

"ఈ విషయంలో నేనెప్పుడూ పొరపాటు చెయ్యను!" చెయ్యి కదుపుకుంటూ అన్నాడు.

జయ తినేదాన్ని ప్లేటులో పడేసి దిగ్గున లేచింది. పర్సులోంచి రూపాయి కాయితం తీసి బల్లమీద పడేసి చకచకా వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయింది.

ఊహించని ఈ సంఘటనకు ప్రకాష్ కొయ్యబారి పోయాడు. ఆమెను చెయ్యి పట్టుకుని ఆపాలని ప్రయత్నించాడు. లాభం లేకపోయింది.

అంతలో సప్లయర్ రెండు టీ తెచ్చి జయ లేకపోవటం చూసి ప్రకాష్‌ను ఎగాదిగా చూశాడు.

ప్రకాష్ మొహం చిన్నబోయింది.

"బి ...ల్లు" చెయ్యి చాపాడు.

అతను అర్థం చేసుకున్నాడు. 'పాపం పిట్ట యెగిరిపోయినట్టుంది' అనుకుని తనలో తాను నవ్వుకుంటూ టీ కప్పులు అక్కడపెట్టి బిల్ యిచ్చి వెళ్ళిపోయాడు.

ప్రకాష్‌కు తల తిరిగినట్టయింది. మొహాన్న నెత్తురు చుక్క లేకుండా పోయింది.

చేసే దేమిలేక ఆ టీ త్రాగేసి కౌంటర్‌లో రూపాయిచ్చాడు. పావలా మిగిలింది. పైట [illegible] జయ దిగ్భ్రాంతి చెందినా ఆశతో ఓసారి చూశాడు. నిరాశే ఎదురైంది.

ఆమె ఇచ్చిన మిగిలిన ఆ పావలాను మళ్ళా చూశాడు. నువ్వొట్టి అమాయకుడివి కాకపోతే నిజం చెప్పవేమిటన్నట్టు పకపకా నవ్వినట్లైంది పావలా. గబాల్న దాన్ని జేబులో వేసుకున్నాడు.

"అయితే ఆమె అంతర్యం అదన్న మాట !" నడుస్తూ అనుకున్నాడు.

"మూగకోరికలతో ఒకరి కొకరు దగ్గరైనాము. నిజానిజాలు తెల్పి నిరాశా నిస్పృహలతో దూరమైనాము" అనుకుంటూ యింటిదారి పట్టాడు ప్రకాష్.

★